వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

78వ స్వాతంత్య్ర వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని భారతమాతకీ జై అంటూ నినదిస్తూ ర్యాలీ తీశారు. విద్యాసంస్థల్లో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు అందిరిని ఆకట్టుకున్నాయి. - సాక్షి,నెట్‌వర్క్


దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు


మిర్యాలగూడ : వంద అడుగుల ఎత్తు జాతీయ జెండా ఆవిష్కరణలో నృత్యం చేస్తున్న విద్యార్థులు, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు


మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ


మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో ..


మిర్యాలగూడ : నృత్యం చేస్తున్న విద్యార్థినులు


హాలియా : రహదారిపై డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు


మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్


మిర్యాలగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..


వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ : బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


అడవిదేవులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో..


వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేకాధికారి


మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో..


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : పీఏసీఎస్ కార్యాలయంలో..


దేవరకొండ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...


చింతపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


చింతపల్లి : వివిధ వేషధారణలో పాఠశాల విద్యార్థులు


దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో...


డిండి: తహసీల్దార్ కార్యాలయంలో..


తిరుమలగిరి(సాగర్) : తహసీల్దార్ కార్యాలయంలో..


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో. .


హాలియా : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..


గుర్రంపోడు : కొప్పోలులో 108 మీటర్ల జాతీయజెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


త్రిపురారం : నిడమనూరు ఎంపీడీఓ కార్యాలయంలో..


పెద్దవూర : జెండాకు వందనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


నాగార్జునసాగర్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

క్లుప్తంగా

దాతల సహకారం అభినందనీయం

హాలియా : కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఆ పాఠశాల హెచ్‌ఎం నిర్మల అన్నారు. స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా ఎర్రమల్ల సోమయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఎర్రమల్ల నాగయ్య, ఎర్రమల్ల సైదులు, చంద్రయ్య సుమారు రూ.7వేల విలువ గల మైక్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం దాస వెంకన్న, ఆదర్శ కమిటీ చైర్మన్ గౌతమి, చెన్నకేశవులు, ఉపాధ్యాయులు మాదవి, దివ్యలక్ష్మి, సరిత, గ్రామ పెద్దలు చింతల వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, దాత నరేష్ తదితరులు ఉన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని వినతి

హాలియా : హాలియా పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ నాయకులు హెల్త్ డెరెక్టర్ రవీందర్ నాయక్ కలిసి విన్నవించారు. గురువారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆయనకు వినతిపత్రం అంజదేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, జిల్లా నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షుడిగా వెంకటేష్



డిండి : వర్తక సంఘం పట్టణ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పోల వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా రాంబాబు, ప్రధానకార్యదర్శిగా గాదె సురేష్‌ను ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మల్లయ్య మృతి బాధాకరం


మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పిస్తున్న నాయకులు

చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సిద్దగొని మల్లయ్య మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని చాకలిసేరపల్లి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సిద్దగోని మల్లయ్య అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందారు. గురువారం మృతుడి స్వగ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్యతో పాటు మండల కమిటీ సభ్యులు మల్లయ్య మృతదేహంపై పూలమాల వేసి, నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు వింజమూరి నరసింహ, శేఖరా చారి, సంభారి శంకర్, గ్యార పరశురాములు, ఐతపాక మల్లయ్య, కర్ణకంటి అండాలు, మాదగోని భారతమ్మ, మాదగోని యాదయ్య, ఇస్లావత్ పాప పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ : మండల పరిధిలోని పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్ –లక్ష్మీ దంపతుల కుమార్తె మనోన్మయి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఉన్నత చదువుల నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించికొని విద్యార్థినికి రూ.15వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మనోన్మయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్, నారాయణసింగ్, లక్ష్మణ్, లకుమారపు మల్లయ్య, గోవర్ధన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వేములపల్లి(మాడుగులపల్లి): ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుడు చంద్రప్రకాశ్ అన్నారు. బుధవారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి మాట్లాడారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఏఎన్‌ఎం ఝాన్సీ, ఆశ కార్యకర్తలు, నకిరేకంటి రజిత, బొంగర్ల సుజాత పాల్గొన్నారు.

జప్తివీరప్పగూడెంలో..

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో ఎక్కువగా జ్వరాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్ష లు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోయిద్, నిరుపం, సీహెచ్‌ఓ సునీత, హెచ్‌ఈఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతు పిల్లలకు ప్రత్యేక గురుకులం ఏర్పాటు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రైతుల పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, బీఎల్ఆర్ బ్రదర్స్ సంయుక్తంగా నియోజకవర్గంలో గురుకుల పాఠశాల నిర్మిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ పతాకాన్ని ఆయన ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనుమడు పింగళి నరసింహాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. 'నేను నా మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా రైతుల పిల్లలను చదివించేందుకు రైతన్న విద్యానేస్తం అనే స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు సాగనీరు అందించాలి

మిర్యాలగూడ : కాల్వలు, కుంటల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలను, వ్యర్థాలతో నిండిపోయాయని, వాటిని తొలగించి చివరి భూములకు సాగునీరు అందించేలా అధికారుల కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కలకాల్వ గ్రామ శివారులో ఉన్న మేజర్ కాల్వను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులే తమ సొంత డబ్బులతో కాల్వ పూడికతీత పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన సీఈ నాగేశ్వర్‌రావు, ఈఈ లక్ష్మణ్‌నాయక్‌లకు సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు జగదీశ్చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, రవినాయక్, పరుశురాములు, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.


పిచ్చిమొక్కలతో ఉన్న కాల్వను పరిశీలిస్తున్న జూలకంటి రంగారెడ్డి

దోపిడీలేని సమాజమే కమ్యూనిస్టుల లక్ష్యం

దోపిడీ లేని సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాయినిపాలెంలో రాగిరెడ్డి వీరారెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు జగదీశ్చంద్ర, మంగారెడ్డి, రవినాయక్, పరుశురాములు, గోవింద్‌రెడ్డి, పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


చింతపల్లిలో క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లోని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, సదానందం, సిద్ధిక్ బాబా, సలీం, గోపాల్ రెడ్డి, గోవింద్ యాదగిరి, వెంకటరమణ, మధు, రామ కృష్ణ, శివ, ఫయాజ్, మల్ రెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ టౌన్ : తనపై దాడి చేశారంటూ గురువారం గ్రామ కార్యదర్శి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి స్వాతంత్య దినోత్సవంలో భాగంగా గ్రామ పంచాయతీ ఎదుట జాతీయ జెండాను ఎగురవేసింది. అనంతరం గ్రామపంచాయతీ కూర్చుంది. ఆ సమయంలో చోటు చేసుకున్న వివాదంలో తనపై దాడి చేయడంతో పాటు తన భర్త అడ్డురావడంతో ఆయనపై కూడా దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేసింది. దాడి చేసినట్లు గ్రామ కార్యదర్శి సంధ్యారాణి ఫిర్యాదు మేరకు విచారణ చేసి, వారి కేసు నమోదు చేస్తామని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వేములపల్లి (మాడుగులపల్లి): రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల, గున్‌రెడ్డిగూడెం గ్రామాల్లో ఉన్న వరదకాల్వలో పేరుకపోయిన కంపచెట్లను తొలగించే పనులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.70వేల కోట్లను కేటాయించినట్లు తెలిపారు. రూ.2లక్షల రుణమాఫీ చేసి దేశానికే తెలగాణ ప్రభుత్వం మార్గదర్శకంగా నిలిచిందన్నారు. కాల్వలు సక్రమంగా లేనందున పేరుకపోయిన వ్యర్థాలను, కంపచెట్లను తొలగించి చివరి భూములకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పీసీసీ జనరల్ సెక్రటరీ మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, యాదయ్య, నరసింహ పాల్గొన్నారు.


వరదకాల్వలో కంపచెట్ల తొలగింపు పనులు పరిశీలిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

ఘనంగా బోనాల పండుగ

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం, మంగాపురం తదితర గ్రామాల్లో గురువారం ఊర బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివసత్తుల నృత్యాల నడుమ మహిళలు బోనాలను తీసుకెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్‌రెడ్డి, నగేష్, గోవర్ధని, కరుణాకర్, రవీందర్‌రెడ్డి, సైదులు, భిక్షం పాల్గొన్నారు.


శివసత్తుల నృత్యాల నడుమ బోనాలతో వెళ్తున్న మహిళలు

పాల్వాయి విద్యార్థినికి జిల్లా ప్రథమ బహుమతి


సాదృశ్యకు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

గుర్రంపోడు : డ్రగ్స్, గంజాయి నిర్మూలన అనే అంశం పై నిర్వహించి జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మండలంలోని పాల్వాయి జెడ్పీహెచ్ఎస్ పదోతరగతి విద్యార్థిని సాదృశ్యకు ప్రథమ స్థానం దక్కింది. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి స్వాతంత్య్ర వేడుకల్లో సాదృశ్యకు కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డీఈఓ భిక్షపతి ప్రశంసాపత్రం అందజేశారు. హెచ్‌ఎం తదితరులు అభినందించారు.